నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కరీంనగర్

శుక్రవారం 24 నవంబర్ 2023 | FRIDAY, NOVEMBER 24, 2023 | KARIMNAGAR | పేజీలు : 16 PAGES



మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

## ప్రగతిని చూసి పట్టంకట్టండి

.. 16లో

- మానకొండూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

## ముస్లింలకు కాంగ్రెస్ చేసిందేమీ లేదు

.. 15లో

- ఆ పార్టీ హయాంలో ఎప్పుడూ మతఘర్షణలు, కర్ఫ్యూలే
- కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం ఖాయం
- హోం మంత్రి మహమూద్ అలీ



మాట్లాడుతున్న హోంమంత్రి మహమూద్ అలీ

# ధరణి పోతే అరిగోసే

మధ్యపేజీలో..

పాత వ్యవస్థతో పరేషానే

- మళ్లీ పైరవీలు, లంచాలు
- భూములకు భద్రత ఉండదు
- యజమానులు, కౌలుదారులకు గొడవలే
- కాంగ్రెస్ కుట్రలపై భగ్గుమంటున్న అన్నదాతలు
- ఆ పార్టీకి బుద్ధి చెబుతామని హెచ్చరిక

'కాంగ్రెస్ ధరణిని బంగాళాఖాతంలో వేస్తమని మ్యానిఫెస్టోలో పెట్టింది. అదే జరిగితే పాత కథే పునరావృతమైతది. మళ్లీ పైరవీకారులు, లంచగొండులు, దళారుల దందా రాజ్యమేలుతది. భూములకు భద్రత ఉండదు. పైసలు ఇవ్వనిదే ఏ ఫైలూ ముందుకు కదలదు. లంచమిస్తే భూ రికార్డులు మారుతయ్. ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో గొడవలు మొదలైతయ్' అని జిల్లా అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారంలోకి రాక ముందే కాంగ్రెస్ చేస్తున్న కుట్రలపై మండిపడుతున్నారు. ధరణి పోతే అరిగోస తప్పదని, నాడు పట్వారీ, వీఆర్వో వ్యవస్థలతో ఆగమైన రోజులను గుర్తు చేస్తున్నారు. ధరణిని కాంగ్రెస్ రద్దు చేయడం కాదు.. తామే వారిని రద్దు చేస్తామని తేల్చి చెబుతున్నారు.

-కరీంనగర్, నవంబర్ 23 (నమస్తే తెలంగాణ)



### మోటర్లకు మీటర్లు పెడుతరు..

అన్ని రాష్ట్రాల్లో వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టిన్రని మొన్న గా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పింది. అంటే కాంగ్రెస్ సర్కారు ఉన్న చోట కూడా పెట్టినట్టే కదా.. ఇగ ఇక్కడ కూడా వాళ్లు మోటర్లకు మీటర్లు పెట్టడానికి సిద్ధమైనట్టే కదా? అలాంటి కాంగ్రెసోళ్లను ఎట్ల నమ్మాలె. కేసీఆర్ సర్కారు వచ్చినప్పటి నుంచి 24 గంటల కరెంటు ఉంటంది. కాంగ్రెసోళ్లు ఉన్నప్పుడు ఇచ్చే కరెంటుతోటి రాత్రిళ్లు పొలాలకాడనే ఉండేది. విషపురుగుల బారిన పడేది. కానీ, గీ పదేండ్లళ్ల ఏనాడైనా బాయిలకాడికి, బోర్ల కాడికి రాత్రి పూట పోయినమా? కాంగ్రెస్‌కు ఓటేస్తే పాత రోజులు వస్తయి. బీఆర్ఎస్ సర్కారు గంత మంచి కరెంటు ఇస్తే.. గీ కాంగ్రెసోళ్లు కరెంటును రాజకీయం కోసం వాడుకుంటున్రు. ఆ పార్టీ వచ్చేది లేదు.. సచ్చేదు లేదు కానీ, అమలు కాని హామీలు చెప్పి రైతులను ఆగమాగం చేస్తున్రు. 10 హెచ్‌పీ మోటర్లు ఎవుసానికి వాడుతరా? ఏ రైస్ మిల్లో, ఫ్యాక్టరీలల్లనో వాడుతరు. గీ విషయం కూడా వాళ్లకు తెల్వదా..?

- లంబు శ్రీనివాస్‌రెడ్డి, రైతు, కొండపల్కల(మానకొండూర్ రూరల్)



# కాంగ్రెస్ పాలనే దరిద్రం

మధ్యపేజీలో..

నమ్మితే మళ్లీ పాత రోజులే

- అది ఎప్పడిస్తరో తెల్వదు
- 10 హెచ్‌పీ మోటర్లతో బతుకులు ఆగమే
- మోటర్లకు మీటర్లు పెడుతరు.. నిండా ముంచుతరు
- ఈ ఎన్నికల్లో ఆ పార్టీని తరిమికొడుతం
- కరెంటిచ్చిన కేసీఆర్‌కే మద్దతిస్తం
- స్పష్టం చేసిన జిల్లా రైతులు

**24గంటలు కరెంట్ తీసేస్తరు.. మూడు గంటలే ఇస్తరు**

'కాంగ్రెస్ పాలనే దరిద్రం. యాభై ఏండ్లకు పైగా అధికారంలో ఉన్నా చేసిందేమీ లేదు. నాడు అన్నదాతను గోస పెట్టింది. కరెంట్ సక్కగియ్యలె. నీళ్లియ్యలె. కండ్ల ముందే పంటలు ఎండుతున్నా పట్టించుకోలె. ఆఖరుకు రైతు అప్పుల బాధతో సచ్చిపోయినా పట్టించుకోలె. ఇప్పుడు మళ్లీ మాయమాటలు చెబుతూ వస్తున్నది. అధికారంలోకి వచ్చేది లేదు.. సచ్చేది లేదు గానీ, ఝూటా మాటలతో పరేషాన్ చేస్తున్నది. అన్నదాతలపై కుట్రలు చేస్తున్నది. 24 గంటలు మంచిగున్న కరెంట్‌ను తీసేసి 3 గంటలు ఇస్తదట. అట్లయితే మళ్లీ పాతరోజులే వస్తయి. మా బతుకులు ఆగమైతయి' అని జిల్లా రైతులు భగ్గుమంటున్నారు. కాంగ్రెస్ మోటర్లకు మీటర్లు పెట్టే కుట్రలు చేస్తున్నదని, నమ్మితే రాష్ట్రం అంధకారం అవుతుందని హెచ్చరిస్తున్నారు. ఈ ఎన్నికల్లో ఆ పార్టీకి ఓట్లతో బుద్ధి చెబుతామని స్పష్టం చేస్తున్నారు. ఎవుసాన్ని పండుగలా మార్చి, తమ గోస తీర్చిన కేసీఆర్‌ను మరోసారి గెలిపించుకుంటామని చెబుతున్నారు.

- కరీంనగర్, నవంబర్ 23
(నమస్తే తెలంగాణ ప్రతినిధి)



### నమ్మితే అమ్ముతరు

ధరణితో దళారుల రాజ్యం పోయి రైతుల భూములకు రక్షణ ఏర్పడింది. ఎవ్వల భూమి ఆళ్ల పేరుమీదనే ఉంటంది. ధరణి అచ్చినంక భూముల ధరలు పెరిగినయ్.. అధికారులు, దళారుల మోసాలు తగ్గినయి. భూమి అమ్మినా.. కొన్నా తొందరగానే రిజిస్ట్రేషన్ అయితంది. నిమిషాల్లో పట్టాదారు పాస్‌బుక్ చేతికి అందుతంది. ఆన్‌లైన్ల ఎప్పుడు చూసినా మన భూమి మన పేరు మీదనే కండ్లముందే కనవడుతంది. నాకు రెండున్నర ఎకరాల భూమి ఉంది. ధరణి అచ్చిన దగ్గర నుంచి ధీమాగా ఉన్న. అక్రమాలు జరిగి ఒకరి భూమి ఒకల పేరు మీదికి మార్చే అవకాశం ఉండదు. రైతుల వేలి ముద్రతోనే ఓపెన్ అయితంది. సమస్యలతో తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. కేసీఆర్ ప్రభుత్వం తెచ్చిన ధరణి మంచిగున్నది. కాంగ్రెసోళ్ళ మాటలకు మతిలేదు. చేతుల పని లేదు. వాళ్లను నమ్మితే మమ్మల్ని అమ్ముతరు. కాంగ్రెస్ మళ్లా అత్తే రైతులు ఆఫీసుల చుట్టూ తిరుగుడే అయితది.

-గెల్లు కొమురయ్య యాదవ్, రైతు (వీణవంక)

.. 16లో

# కరెంటు వెలుగులా.. కాంగ్రెస్ చీకట్లా?

- బీజేపీ, కాంగ్రెస్‌కు ఓటేస్తే భవిష్యత్ అంధకారమే
- కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్

''యాభై ఏళ్ల దరిద్రానికి కారణం కాంగ్రెస్, బీజేపీలే. ఆ పార్టీలకు ఓటేస్తే తెలంగాణ భవిష్యత్ అంధకారం అవుతుంది. కరెంటు వెలుగులు కావాలా.. కాంగ్రెస్ చీకట్లు కావాలా..? ఎంపీగా గెలిచిన బండి సంజయ్ నాలుగున్నరేండ్లుగా పత్తా లేకుండా పోయిండు. ఇప్పుడు బీసీ ముఖ్యమంత్రి అని చెప్పుకుంటూ తిరుగుతున్నడు. కానీ, ఆ పార్టీ రెండు సీట్లు కూడా గెలిచే పరిస్థితి లేదు. అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్‌కు ఓటేయండి. మానేరు రివర్ ఫ్రంట్‌ను వచ్చే ఏడాది లోగా పూర్తి చేసి ప్రపంచ స్థాయి ఖ్యాతిని తీసుకొస్తా'' అని కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ హామీ ఇచ్చారు. ఈ మేరకు గురువారం ఉదయం కరీంనగర్ శివారులోని మానేరు డ్యాం కట్ట వద్ద వాకర్స్‌ను కలిసి ప్రచారం చేశారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాగి జావ తాగుతూ వారితో ముచ్చటించారు. తర్వాత కొత్తపల్లి మండలంలోని శ్రీరాములపల్లి, ఎలగందల్ గ్రామాల్లో, సాయంత్రం నగరంలోని పలు డివిజన్లలో ప్రచారం చేశారు. - కరీంనగర్ కార్పొరేషన్/ కొత్తపల్లి, నవంబర్ 23



కొత్తపల్లి: ఎలగందులలో మంత్రి గంగులకు గొర్రె పిల్లను బహూకరిస్తున్న యాదవులు

# ప్రజలే నా బలం.. బలగం

- నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నా
- కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మితే గోసపడుతాం
- చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

.. 16లో

చొప్పదండి: వెలిచాలలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు బొట్టు పెడుతున్న మహిళ

